# ఏది పలకాము



''అబ్బ! ఇన్ని పూలా! ...న్ని తీసెయ్ అత్తా. మెడ నొప్పి పుడుతుంది.' చెప్పింది శోభనానికి అలంకారం చేస్తున్న అత్తతో స్వాతి.

''పూవులే మోయలేని సుకు...రీ! ఇంకాసేపట్లో చాలా మోయాల్సి వస్తుంది సుమా!'' అత్త కామెంట్.

''ఛీ! ఫో! అత్తా! నువ్వన్నీ ఇలాగే మాట్లాడతావు. సిగ్గుపడి చస్తేలా!''

మనసులో ఒకటే టెన్షన్‌గా ఉంది స్వాతికి. పెళ్ళైన మర్నాడే అఫీషియల్ క్యాంప్ అంటూ వెళ్ళి పదిరోజుల తర్వాత వస్తున్న పెళ్ళి కొడుకు ప్రశాంత్ మదిలో మెదిలాడు.

చామనచాయలో ఎంత స్మార్ట్‌గా ఉన్నాడు. ఏమో బాబూ! ఇంకో రెండు గంటల్లో తెల్సిపోతుంది బెడ్ రూమ్‌లో ఎలా ఉంటాడో. ఈ పెద్దాళ్ళ మాటలు వింటుంటే మనసులో ఏదో గుబులుగా ఉన్నది. పెద్దమ్మ అంటోంది-

**...జీ ప్రసాద్**

పెళ్ళికొడుకు ఏం చేసినా అడ్డు చెప్పొద్దని ...వేనేం వీళ్ళలా పద్నాలుగేళ్ళ పసిప్రా...యపు పెళ్లికూతుర్నా! ఐనా, ఏం చేస్తా...? పులిలా మీదపడి కరిచేస్తాడా? అదే అక్కతో అంటే ఫక్కున నవ్వింది.

''పిచ్చిమొద్దూ! అలాగనికాదు. నువ్వ...లే అమాయకురాలివి. అదీగాక బోలెడు సిగ్గు. ఇంకా బోలెడు సుకుమ...ం. అతగాడి సహనానికి పరీక్షపె...ట్టేలా మరీ సిగ్గెక్కువై మొగ్గలా ముడుచ...ుపోయావనుకో! నిన్నిలా పెంచినం...దుకు మాకు మాటవస్తుంది. అంతే! ...వసరంగా కంగారుపడకు'' అని.

అలంకారం పూర్తయింది. బారెడు ...ల జడ. ఐదున్నర అడుగుల అజం...తాశిల్పం లాంటి మేనుని అందంగా చు...ట్టుకున్న ఎర్రంచు పాలనురగలాంటి తెల్లని కంచి పట్టుచీర. బంగారురంగు ...ని మీద తళతళలీనుతున్న బంగారు నగలు. తెల్లటి మెడమీద కొత్తగా చోటు ...సుకున్న పచ్చటి పసుపుతాడు, నల్ల పూసలు. అక్కడున్న ఆడవాళ్లకే మతి ...గొడుతున్న అందం స్వాతిది.

''రాత్రంతా నిద్రపోనిస్తాడాని, ఇంత ...ందాన్ని?'' స్వాతిని కళ్ళు విప్పార్చి చూస్తున్న ఆమె పిన్ని కామెంట్.

''మళ్లీ మొదలెట్టావా పిన్నీ! మీరిలా ...ంటుంటే నాకు నిజంగానే గాభరాగా ఉంది''

అప్పుడొ...ంది స్వాతి తల్లి. ''ఇంకా ఎంతసే...పరా! ...హూర్తం దాటుతుంది. తీసుకు రండి! ...స్వాతిని నడిపించి తీసుకువచ్చి, దగ్గరే ...సున్న ...ుపులు తోసి లోనికి పంపించి,

బయట తలుపులు మూసారు. గాభరాలో గుండెలదురు తుంటే కర్చీఫ్‌తో నుదిటిపై పట్టిన చెమటని తుడుచుకుంటూ, ఒక్కసారి ఓరగా గదంతా కలయజూసింది. ప్రశాంత్ గదిలో కన్పించలేదు. బహుశా, తనకోసం నిరీక్షిస్తూ బయట బాల్కనీలో ఉన్నాడేమో అనుకుంది. రెండు పక్కలా వున్న పెద్దపెద్ద కిటికీలకు తెల్లగా, అందంగా వేలాడుతున్న కర్టెన్స్, తెల్లటి టైల్స్‌తో నీట్‌గా వున్న ఫ్లోర్ గది మధ్యలో మల్లెలు, జాజులతో అందంగా అలంకరించిన తెల్లని డబుల్ కాట్, ప్రక్కనే టీపాయ్ మీద పళ్ళు, పాలు స్వీట్స్, గదంతా ఆవరించుకున్న అగర్‌బత్తి సువాసనలు. గాలికి కదుల్తున్న కర్టెన్స్ మాటున, ఆకాశంలో పున్నమిజాబిలి. కర్టెన్స్ కొంచెం పక్కకి లాగి, కిందనుండి మేడమీదికి ఎత్తుగా పెరిగిన కొబ్బరిచెట్టు ఆకుల మధ్య లోంచి, అందంగా

**A**

**అ... ల్ట్స్ ఓన్లీ కథ!**

కదులుతున్న చందమామని చూస్తూ నిల ంది స్వాతి.

మధుమాసపు రాత్రి ఆహ్లాదంగా ఉంది టికీలోంచి ఓ పిల్ల తెమ్మెర స్వాతి చెంపను సుతారంగా ంది. సడన్‌గా మొదలైన సితార్ నాదం, ఆ వెనుక అప్పు ాసికా పుటాల కంటిన ఒక సుమధుర పరిమళం వెనుక ాలో!'' అన్న గండుతుమ్మెద ఝుంకారంలాంటి పిలుపు ' గుండెఝల్లు మనగా తిరిగి చూసింది స్వాతి.

'ఓహో! ఆ పరిమళవీచికలు ఇతనివన్న ాట' అనుకుని అలజడికి లోనవుతున్న హృదయాన్ని సం ాళించుకుని, కలువరేకుల కళ్లని కిందకి వాల్చేసింది. తన దగ్గరవుతున్న తెల్లని లాల్చీ పైజామా తాలూకు కాళ్లని చిన కళ్లలోంచి క్రీగంట చూస్తూ అక్కడే నిలబడిపోయిం . ఎదురుగా నిల బడి చుబుకాన్ని, మునివేళ్లతో పట్టి పైకెత్తి 'నువ్వింకాకటి నుంచి చూస్తున్న ఆ జాబిలేమంటోందో ుసా?''

అపుడు కళ్లెత్తి ఓరగా చూసిందతడిని.

''నా పదహారు కళలని సొంతం చేసుకు ఈ అందాల రాశి నీకు స్వంతమవటం, నాకు ఈర్ష్య క ్తున్నదని'' ఆమె భుజంమీది నుంచి ఆకాశంలోకి చు ్తూ చెప్పాడు.

''అదేదో ఓ పాతసినిమాలో ఓ పాటుంది న్నావా? ముక్కలతో చెప్పాలని, ఏమని? ఇటు చూ తప్పని, ఎందు కని? ఇక్కడ ఏ కాంతంలో ఏమో, ఏమో ా అని'' పాటని అందంగా హమ్ చేసి, చెప్పాడు. '' గుందా? సరిగ్గా ఇలాంటి సిట్యుయేషన్‌లోదే ఆ పా . ఎలా ఉంది? సరిగ్గా పాడానా''

''చాలా బాగా పాడేరు. నాక్కిష్టమైన పాట ' చెప్పింది స్వాతి కొంచెం తలెత్తి.

''ఓ! వెరీనైస్! మనిద్దరి ఇష్టాలూ ఒక్కటే అన్నమాట'' చెప్పాడు.

''అవును! ప్రతిసారీ అలా తలవంచే వ ్లాడుతావెందుకు? నా కళ్లలోకి చూస్తూ మాట్లాడు. నేను చూడు. రెప్పవ ్కుండా నిన్ను చూస్తూనే ఉన్నాను. అఫ్‌కోర్స్! నీ నుంచి కళ్లు తిప్పు పోతున్నాననుకో. నీ ప్రతి కదలి కలో జాలువారే అందాన్ని నా కళ్లతో వీడిం ా తీయ్యొద్దూ! అన్నట్టు. ఏక వీర సినిమా చూశావా? 'ఏ పారిజాతమ్ము యగలనో సఖీ?' ఎంత అద్భుత మైన భావప్రకటన. మాట్లాడు స్వాతీ! నేన మాట్లాడుతుంటే. ఒక్కమా టైనా మాట్లాడవా? అఫ్‌కోర్స్! నీవు కళ్లత మాట్లాడగలవులే''

'ఏం మాట్లాడను. మీ మాటల పన్నీటి జల్లో తడిసి మురిసిపోతున్నాను' మనసులో అనుకుంది స్వాతి.

''అరె! మరిచాను!'' అంటూ పాల్గ్లాసిచ్చి తాగమంది.

''ఊహూ! అలాకాదు. త్రాగించాలి'' అ ్నాడు. సిగ్గుగా అతడి నోటికి గ్లాసందించింది. గ్లాసు పట్టుకున్న ఆమె చే అపురూపంగా రెండు చేతుల్తో పట్టుకుని, సగం తాగి, సగం ఆమె నోటికి ందించాడు ఆమెను అనుకుని కూర్చుని. అతడంత దగ్గరగా వచ్చేసరికి కం రులో పొలమారి, దగ్గొచ్చింది. అతడు కంగారుగా తలమీద రాస్తూ ''అరెరె నెమ్మదిగా!'' అన్నాడు. కొంచెం తాగి ''చాలు!'' అంది. మిగిలిన పాలు అత త్రాగి ''మార్వలెస్'' అన్నాడు.

మళ్లీ సిగ్గుపడింది.

''చాలా కష్టం!'' అన్నాడు.

''ఏవిటి?'' కళ్లతోనే అడిగింది.

''మాటలకే ఇంత సిగ్గయితే చేతలెలాగని!

## స్థూలకాయం సమస్యకాదు



**చాలామంది లావుగా ఉంటే సెక్స్‌లో పాల్గొనలేమనీ, సరైన తృప్తి పొందలేమనీ అంటూంటారు. కానీ, అది ఎంత మాత్రం నిజం కాదు. లావుగా ఉన్నా హాయిగా సెక్స్‌లో పాల్గొన వచ్చు. ముందు మెదడు లోంచి ఆ ఫీలింగ్‌ని పారద్రోలాలి. నిజానికి అమెరికా లోని సైంటిస్ట్‌లు ఓ సర్వే ద్వారా తేల్చిందేమిటంటే సన్నగా, రివటలా వున్నవారి కంటే బొద్దుగా, లావుగా ఉన్నవారే సెక్స్‌లో తృప్తి పొందుతున్నారని. పైగా వీరి కంటే వారికే సెక్స్ కోరిక ఎక్కువ ఉంటుందిట. ఆడవాళ్ళు సన్నగా ఉంటే చూడ్డానికి బావుంటారు గానీ, సెక్స్‌లో మాత్రం వారితో సరైన సంతృప్తి వుండదని భర్తలు తేల్చి చెప్పారట. సో, డైటింగ్‌లూ, ఎక్సర్‌సైజ్‌లూ చేసే అమ్మాయిలకు చెప్పేదేమిటంటే కాస్త బొద్దుగా ఉంటేనే బెటర్!**

**-విశ్లేష**

సిగ్గు బరువుతో చెంపలు కెంపులుకాగా దోసిళ్లతో ముఖాన్ని కప్పేసుకుంది. బంగారుగాజుల మధ్య ఎర్రని మట్టిగాజులు అందంగా చప్పుడు చేశాయి.

''ఎక్స్‌లెంట్!'' అన్నాడు. ''ఏవిటి?'' అన్నట్టు చూసింది.

''నీ కరకంకణ నిక్వణ నినాదం!'' అన్నాడు.

''మీకు కవిత్వం వచ్చా?'' ఆశ్చర్యంగా అడిగింది స్వాతి.

ఆమె గాజులను కదిలించి ధ్వనింపచేస్తూ అన్నాడు. ''ఇంతటి సౌందర్యం ఎదురుగా వుంటే, ఎవరికి రాదు కవిత్వం?''

ప్రక్కన టేప్‌లోంచి మధురంగా సితారనాదం వినపడుతోంది.

''మీకు సితార్ ఇష్టమా?'' అడిగింది స్వాతి సంభ్రమంగా. తనకీ ఇష్టమే అవ్వటం వల్ల.

''ఇష్టం వినడం వరకే కాదు నేర్చుకున్నా కూడా. నీకిష్టమైతే నేర్పుతానులే''

''థాంక్యూ!'' చెప్పిందామె.

''చాలదు!'' అన్నాడు.

క్వశ్చన్‌మార్కు ఫేసు పెట్టింది స్వాతి, కనుబొమ్మలు పైకెత్తి.

''అలాగేనా! నా పెదవులపై ముద్దిచ్చి చెప్పాలి''

మళ్లీ చెంపల్లో సిగ్గుల కెంపులు పూయగా దోసిలిలో ముఖం దాచుకుంది స్వాతి.

''పోనీ, నువ్వివ్వద్దులే. నేనే నీకిస్తాన్లే!'' అంటూ ఆమె చిగురుటాకుల్లాంటి చేతుల్ని ముఖం మీంచి తొలగించి, ఆమె అరచేతినలాగే వాపి, ''అబ్బ! ఎంత బాగుంది?'' తెల్లని చేయిన ఎర్రగా పండిన గోరింటాకు చేతులనలాగే పెదవులకాన్చుకున్నాడు. స్వాతి అదో విధమైన పులకింతతో ఎదఝల్లుమనగా, ఆ చేతిని సుతారంగా విడిపించుకుని ప్రక్కనున్న ప్లేటులోంచి జిలేబీ తీసి, అతడి నోటికందించింది.

''థాంక్యూ! కొంచెం ఇంప్రూవ్‌మెంట్! ఀ ట్టు నీకు నేనో టెస్ట్ పెడతాను. నువ్వు కరెక్టుగా జవాబివ్వాలి. అలాగే ?''

'ఏవిటన్నట్టు' కళ్ళెత్తి కంగారుగా చూసిం మె.

''నేను నీ పాదాలనుంచి ముఖం వరకూ  చేస్తుంటానన్నమాట. ఎక్కడెక్కడ చక్కిలిగింతలుంటే అపుడు చెప్పాలి రేనా?'' చెప్పాడు,

''ఊహూ! నాకు సిగ్గేస్తుంది. అయినా ఇద పరీక్ష? నేను ఒప్పుకోను''

''అలాగంటే కుదరదు. ప్రతి జంటా ఇది ట్టమొదట ఆడవలసిన గేమ్. ఫస్ట్ నేను. తర్వాత నువ్వు సరేనా?'' చెప్పాడ ఆమె కళ్లలోకి చూస్తూ.

ఆమె ఏం చెప్పకుండా కాళ్లపట్టీలను చూ  కూర్చుంది.

అతడు వన్! టూ! త్రీ అని వెంటనే ఆమె పాదాలమీద చేతులుంచి, అలా పైపైకి ప్రాసీడవసాగాడు. ఆమె నడుంమీదకి గానే, గిలిగింతలతో మెలికలు తిరుగుతూ కిలకిలా నవ్వసాగింది. ఏదో తె యని ఒక వివశత్వంతో ఆమె చిరుగాలిలో చిగురుటాకులా కంపిస్తూ.

కిలకిలా నవ్వుతుంటే, ఆమెకి తెలియకనే ట జారిపోయింది. ఆమె ఇరవై రెండేళ్ల పరువాన్ని అందంగా చుట్టుకున్న ప ట్టుచీర చెల్లాచెదురైంది. ఆమె సిగ్గుతో వక్షాన్ని రెండు చేతులతో కప్పుకుని ప్పింది. ''మీ పరీక్ష ఎందుకో నాకిప్పుడు అర్థమైంది. మీరు చాలా గడుసు రు!''

''థాంక్యూ! ఫర్ ది కాంప్లిమెంట్! చాలా రొమాంటిక్ అంటే ఇంకా సంతోషించేవాణ్ణి!'' అంటూ ఆమె చేతుల్ని తొలగించి, తన గాఢ పరిష్వంగంలో బంధించి మేనంతా ముద్దుల ముద్ర స్తుంటే, అతనిలో ఒదికి, కరిగిపోయింది స్వాతి.

★★★

''ఏవోయ్! కాఫీ అయిందా?'' అన్న విశ్వ ాధం గావుకేకలాంటి పిలుపుతో స్వాతి కమ్మని కలకరిగి, వాస్తవంలోకొచ్చిం  కాఫీ గ్లాసుతో గొణుక్కుంటూ వచ్చింది వైదేహి.

''ఏం క్యాంపులో ఏం గొడవో? పెళ్ళై  వుర్నాడే ఆ ముచ్చటన్నా తీరకుండా వెళ్ళిపోయాడు పెళ్లికొడుకు. ఈవే ళ్ళ కార్యం సంగతి చెప్పాడా వియ్యంకుడు?'' అడిగింది వైదేహి.

''పిచ్చిదానా! ఇప్పుడు ఫోన్‌లో నే మాట్లా ంది అదే! వియ్యంకుడు వాళ్ళు రేపు వస్తున్నార్ట మనింటికి! కార్యం చేసుకు  పిల్లని తీసుకెళ్లడానికి''

''ఇంతకీ అతగాడు క్యాంపునించి వచ్చాట్ట ా?'' అడిగింది.

''ఓసి నీ విద్దూరం పాడుగానూ. అతగా  రాకుండా శోభనానికి ముహూర్తం ఎలా పెడ్తారే?'' అంటూ భ ్న నవ్విన స్వాతి బామ్మ నవ్వుతో నిద్రమత్తు పూర్తిగా విడిపోగా కరిగిన కమ్మ  కలని గుర్తుచేసుకుంటూ లేచింది స్వాతి.

కంప్యూటర్ క్లాసులో కూడా గత రాత్రి  గుర్తుకురాగా, స్వాతి తనలో తనే ముసిముసిగా నవ్వుకోవడం గమనించి ఫ్రెండ్ అడిగింది.

''ఏవిటే, నీ హీరోగాని మన్మధబాణాలే న్నాడా నీమీద? నీలో నువ్వే నవ్వుకుంటున్నావు?''

''ఛ! అదేంలేదు'' చెవిలో చెప్పింది చిన్న  సిగ్గుపడుతూ.

''ఓ! అదన్నమాట ఈ చెంపలు కెంపు టానిక్కారణం! కంగ్రాట్స్! రేపు సాయంత్రం వస్తాలే! నిన్ను ముస్తాబు చెయ డానికి!'' చెప్పింది.

నవ్వులు, జోక్స్, మధ్యలో రాత్రి పదిం కి అలంకారం పూర్తయి, గదిలోకి పాల్గ్లాసుతో అడుగుపెట్టింది స్వాతి. గత  త్రి కన్న కల వాస్తవరూపం ధరించబోతోందన్న వుద్విగ్నతతో. కాళ్లకి మువ్వ  పట్టీలు పెట్టుకోవడం మరవలేదు.

గదిలోకి రాగానే ఎదురుచూసిన సుమధ  పరిమళానికి బదులు ఘాటైన సిగరెట్ వాసనకి వుక్కిరిబిక్కిరయింది. ( కాంత్ కుర్చీలో అటు తిరిగి కూర్చుని వుండడం వల్ల అతని ముఖం క బడ్డం లేదు కాని అతడు సిగరెట్ కాలుస్తున్న గుర్తుగా పొగలు రింగులురింగులుగా లేస్తోంది. ఆ ఘాటుకి దగ్గొచ్చి చిన్నగా దగ్గింది. ఆమె పాదాల మువ్వల ధ్వని కాని, ఆమె దగ్గిన శబ్దం గాని, అతని ఏకాగ్రతని భంగపర్చలేకపోయాయి. కొంచెం నిరుత్సాహంతో ఆమె నడిచివచ్చి అతడి ప్రక్కనున్న కుర్చీలో కూర్చుని ''పాలు!'' అంది.

పుస్తకంలోంచి తల ఎత్తకుండానే ''టీపాయ్ మీద పెట్టు'' అన్నాడు. అతడు చాలా ఏకాగ్రతగా పుస్తకం చదువుతున్నాడు తన వునికినే పట్టించుకోనట్టు.

ఆమె మెల్లగా నడిచి వెళ్లి, కిటికీ కర్టెన్ కొంచెం లాగి, బయట ఆకాశంలో పున్నమి జాబిలినీ, వెన్నెలనీ చూస్తూ నించుంది. మనసులో ఏదో చెప్పలేని వెలితి, గుబులు అతడు తన వెనక వస్తున్నాడనీ సడన్‌గా తనని పట్టుకుని సర్‌ప్రైజ్ చేసి తన చెవిలో గుసగుసలాడతాడనీ ఆమె ఎదురుచూస్తూ, చూస్తూనే పావుగంట గడిచిపోయింది.

''సారీ! బోర్ కొట్టిందా? రేపు మీటింగ్‌లో డిస్కస్ చేయాల్సిన విషయాలు కొన్ని చూస్తూండిపోయాను. అన్నట్టు రేపే వెళ్లిపోవాలి. రేపు రాత్రి నా క్లోజ్ ఫ్రెండ్ మారేజ్ వుంది. పొద్దున్నే వెళ్తాను. ఆ! అన్నట్టు నీ కంప్యూటర్ కోర్స్ ఇంకా వన్ మంత్ పడ్తుంది కదూ! అది కంప్లీట్ చేసి వస్తే ఆ తర్వాత నీకు జాబ్ రావడం ఈజీ. నౌ ఏ డేస్ ఇద్దరూ ఆర్జిస్తే తప్ప లగ్జరీగా బతకలేం. అంచేత నువ్వు ఉద్యోగం చెయ్యాలన్నది నా అభిమతం''

అన్నింటికీ తల వూపుతూ కూర్చుంది. ఈ సందర్భంలో అతడు చెబుతున్న విషయాలు చాలా నిస్సారంగా, వెలితిగా అన్పిస్తుంటే లేచి వెళ్లి పాల గ్లాసు అందించబోయింది. ''నాకు పాలు నచ్చవు. నాకు నచ్చనివేవీ నేను చెయ్యను. ఏ విషయంలోనూ, ఎవరి కోసమూ కాంప్రమైజ్ అవ్వను''

మనసులో ఏదో ముల్లు గుచ్చుకున్నట్టయింది. గ్లాసలాగే టీపాయ్ మీదుంచేసింది. ఆమె భుజం మీద చేయి వేసి చెప్పాడు ''ఫీలయ్యావా! నేను చాలా ప్రాక్టికల్ మనిషిని. నాదంతా స్ట్రెయిట్ ఫార్వర్డ్ మనస్తత్వం. వున్నదే చెప్తాను. చెప్పిందే చేస్తాను'' చాలా ఫ్రాంక్‌గా అతడు తన గురించి చెప్తున్న మాటలు స్వతహాగా మితభాషి, చాలా సెన్సిటివ్ అయిన ఆమెని మరింత మూగదాన్ని చేయగా అక్క మాటలు గుర్తు తెచ్చుకుంది. ''స్వాతీ! ఊహలనీ, భావాలనీ కళ్లతో తప్ప, మాటలతో చెప్పవు. ఏ సరస సంభాషణా చతురుడో నీ భర్తగా వచ్చి, మాటలు నేర్పాలి''

ఫ్యాన్ గాలికి నుదుటి మీద పడ్తున్న ముంగురులను చేత్తో సరిచేసుకుంటుంటే గాజులు చప్పుడు చేయగా అతడన్నాడు. ''ముందీ గాజులు తీసెయ్! ఈ చప్పుడంటే నాకు చిరాకు.'' స్వాతి మనసులో మరో ముల్లు గుచ్చుకుంది. ''పెళ్లిగాజులు పదహారు రోజుల పండగ దాకా వుండాలని బామ్మ చెప్పింది'' అంది నెమ్మదిగా.

''ఇలాంటి వెధవ సెంటిమెంట్లంటే నాకు చిరాకు'' అంటూ గాజులు అతడు తీసేస్తుంటే, చిట్లి చేతికి గుచ్చుకుని రక్తం చిమ్మింది.

ఏదో చెప్పలేని గుబులుతో మూగవోయిన మనస్సు, ఏ స్పందనా లేక ముడుచుకుపోయిన శరీరం, అతడికి సహకరించమంటున్నాయి. డిమ్‌గా వున్న బెడ్‌లైట్ కాంతిలో ఆమె ముఖాన్నతడు గమనించలేదు. మొహంలోని భావాలను గుర్తించగల సున్నితత్వం అతడిలో లేనూ లేదు. కళ్లలోంచి వుబికి బెడ్‌మీదికి జారి ఇంకిపోబోతున్న కన్నీళ్లామెనడిగాయి. ''నువ్వు కలగన్న పురుషుడితడేనా స్వాతీ?'' తన మనసే తనను ప్రశ్నిస్తున్నట్టై. అప్రయత్నంగా అరిచింది. ''నో!'' అని.

ఆమె గొంతులోంచి వెలువడిన ఆ శబ్దాన్ని మరోవిధంగా అర్థం చేసుకున్న అతడిలోని పురుషత్వం విజయగర్వంతో నవ్వింది.

గత రాత్రి స్వప్నం నిజమై, ఈ రాత్రి స్వప్నమైతే ఎంత బాగుంటుందీ! అని మనసు ఆక్రోశిస్తుంటే త్వరగా లేవాలని అతడు ఐదు గంటలకే సెట్ చేసిన అలారం టైంపీస్ పీప్... పీప్ అని చప్పుడు చేస్తూ స్వాతికి గుర్తుచేసింది, ''ఇది కలకాదు స్వాతీ!'' అని. ★